వరంగల్ : తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడా రం మహాజాతరను ఆధునీకరించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మాస్టర్ ప్లాన్ పేరుతో జాతరలో శాశ్వత అభివృద్ధి పనులతో పాటు ప్రకృతి దైవాలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను ఆధునీకరించేందుకు ప్రణాళిక రూపొందించారు. మేడారం జాతరలో సమ్మక్క, సారలమ్మ గద్దెలు ఒక వరుసలో ఉండగా, వీరి ఎదురుగా పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఉన్నాయి. భక్తులు క్యూ లైన్ ద్వారా సమ్మక్క, సారలమ్మ దర్శించుకుని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల వద్దకు రావటం ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో నాలుగు గద్దెలను ఒకే వరుసలో నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం గద్దెల చుట్టు ఇనుప (స్టీల్) గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. కొత్త ప్రణాళికలో గద్దెల చుట్టూ గ్రానైట్‌తో నిర్మించాలని ప్లాన్ చేశారు. గద్దెల చుట్టూ గ్రానైట్‌పై సమ్మక్క, సారలమ్మ చరిత్రతో పాటు గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, గిరిజనుల లిపి, ఇతర జాతర వైభవం తెలియజేసే బొమ్మలను చెక్కనున్నారు. ఈ విషయమై పలుమార్లు గిరిజన పూజారులు, పెద్ద మనుషులతో ప్రభుత్వం చర్చలు జరిపింది. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, గిరిజన సంప్రదాయాలు దెబ్బతినకుండా గద్దెల డిజైన్‌ను తయారు చేస్తున్నారు.


# ప్రజాజ్యోతి



## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

మంగళవారం 23-09-2025 పేజీలు : 11




# నేడు మేడారానికి... రేవంత్

### యూరియా కోసం రోడ్డుపై
# బైఠాయించిన రైతులు

- అర్ధరాత్రి నుంచి పిఎసిఎస్ సొసైటీ ముందు క్యూ కట్టిన రైతులు
- యూరియా దొరకక నిరాశతో రైతులు

పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయింపు

రైతులకు అండగా నిలిచిన బిఆర్ఎస్

రైతులను శాంత పరిచిన మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి, రేగొండ ఎస్సైలు రాజేష్,సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి

3



### హామీలను నెరవేర్చి వరంగల్‌లో
# అడుగు పెట్టాలి: పెద్ది



6 లో..

# అన్నను హతమార్చిన తమ్ముడు

**వెంకటాపురం సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిరుతపల్లి గ్రామంలో ఘోర విషాద ఘటన చోటు చేసుకుంది. భూమికోసం ఇద్దరు అన్నదమ్ముల మధ్య చెలరేగిన వివాదంలో ఒకరు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గొంది సాంబశివ రావు(30)అను అతడు గత రెండు నెలలుగా తన తండ్రి ద్వారా సంక్రమించిన భూమి పట్టాలు అయినప్పటికీ తన వాటాగా వచ్చిన భూమిని అమ్ముకోవడానికి అడ్డుపడుతున్నాడని తన తండ్రి మొదటి భార్య కొడుకు(వరుసకు అన్న)అయిన గొంది మాధవరావుతో గత పది రోజులుగా భూమి విషయంలో గొడవ పడుతూ సోమవారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో అన్న ఇంటికి వచ్చిన తమ్ముడు మరలా భూమి విషయంలో గొడవపడి అన్నను ఇనుప గడ్డపారతో తల ఎడమవైపు ఘనత వద్ద బలంగా కొట్టడంతో మాధవరావు తలపలిగి బలమైన గాయమై మెదడు బయటికి వచ్చి అధిక రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే చనిపోయాడు. దానవాయిపేట గ్రామానికి చెందిన మృతుని చెల్లెలు కోరం నిర్మల పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై తెలిపారు.



## కాళేశ్వరం లో దేవి శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం



**కాళేశ్వరం, సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతిః**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో గురువారం దేవీ శరన్నవ రాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఉదయం 6 గంటలకు శుభానంద దేవీ, సరస్వతి అమ్మవార్లకు పూర్ణాభిషేకం జరిపారు. గణపతి పూజ స్వస్తి పుణ్యాహవచనము అఖండ దీపారాధన దీక్షా వస్త్ర ధారణ రక్షాబంధనము నిర్వహించారు. సాయంత్రం గణపతి నవగ్రహ నమక చమక పంచసూక్త మూలమంత్ర చండీ హవన కార్యక్రమాన్ని ఆలయ అర్చక జరిపారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం 5గంటలనుండి 6గంటల వరకు ప్రముఖ ప్రవచన కర్త బ్రమ్మశ్రీ పాలెపు చంద్రశేఖర్ శర్మ వారిచే దేవి వైభవ ప్రవచన జరుగుతునని ఈవో మహేష్ తెలిపారు.
రాత్రి 7.30 గంటల నుండి భజన కార్యక్రమం చతుర్వేద సేవలు హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎస్.మహేష్, మాజీ ధర్మకర్త అశోక్. శుభానంద దేవి అలంకరణ దాత పెండ్యాల కృష్ణ మూర్తి దంపతులు. గ్రామస్తులు భక్తులు అర్చక, సిబ్బంది పాల్గోన్నారు.

## పాఠశాలల్లో బోధనకు ధరఖాస్తుల ఆహ్వానం

**వెంకటాపురం,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఎదిర ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు బోధించుటకు బోధకుడు (ఇన్స్టక్టర్)నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా బోధకుడు(ఇన్స్టక్టర్)పోస్ట్ కోసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించాలని అలాగే ఆయా పోస్ట్ కోసం ఏడవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెల 23 తేదీలోగా సాయంత్రం ఐదు గంటల వరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఒక ప్రకటనలో కోరారు.



# అయిత ఉప్పలయ్య కుటుంబానికి అండగా అంబేద్కర్ సంఘం

**రాయపర్తి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి: మండల కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్లో ఇటీవల అయిత ఉప్పలయ్య అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం అంబేద్కర్ సంఘం జై భీమ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఆ కుటుంనాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి 4,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది అయిత సారయ్య, మాజీ ఎంపిటిసి అయితే రామచందర్, దళితరత్న అయిత మల్లేష్, ఎరగాల బాబు, అయిత మారుతి, అయిత రాజు, అయిత రమేష్ బాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ, మండల సీనియర్ నాయకులు ఐత కుమారస్వామి, అయిత యాకుబ్, గాడిపెల్లి రవి, అయిత శ్రీనివాస్, ఐత మధు, తాటికాల ఎల్లయ్య సమ్మయ్య, అయిత కుమార్, మంద యాకయ్య, అయిత లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను గ్రామ పంచాయతీకి కేటాయించాలి

**-సర్వే నెం 58/1లో గల 1:00 ఏకరం గ్రామ కంఠం భూమి..రాళ్ళకుంట చెరువు ప్రభుత్వ భూమి..**

**ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలి**

**-డిఆర్ఓ కు పిర్యాదు చేసిన నార్లవాయి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం**

**సంగెం,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి):**
మండలంలోని నార్లవాయి గ్రామ అంగన్వాడీ స్కూల్ ప్రక్కన ప్రభుత్వం భూమి సర్వే నెం 58/1 లో గల 1:00 ఏకరం భూమి గ్రామ కంఠం భూమి..ఇదేకాకుండా గ్రామ శివారులో గల రాళ్ళకుంట చేరువు ప్రభుత్వ భూములను దామేరా సుదర్శన్ తండ్రి యాకయ్య ఆక్రమించుకున్నాడని ఇట్టి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా గ్రామపంచాయతీ కి కేటాయించగలరని సోమవారం రోజున గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులంధరూ కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవేన్ సెల్లో డిఆర్ఓ విజయలక్ష్మి ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో కూడా ఇదే భూమి పై పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని ప్రభుత్వం భూములను కాపాడగలరని ఆక్రమించిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారుడిఆర్ఓ ను కలిసిన వారిలో నవిండ్ల రాజు,మొలుగూరి సూరయ్య,ధామెర నరేందర్, తాళ్ళపెల్లి రాజమౌళి,దామెర బాబు,మొలుగూరి శ్రీనివాస్,కోడురి రమెష్,తదితరులు పాల్గొన్నారు.




# తాటికొండలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**-శ్రీ స్వర్ణకవచాలంకృత అవతారంలో దుర్గాదేవి**

**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 22 ( ప్రజాజ్యోతి ) :-**
మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో సోమవారం శ్రీ దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీ స్వర్ణకవచాలంకృత అవతారంలో దుర్గాదేవి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, నిత్య హెూమం, నిత్య పూర్ణాహుతి, కుంకుమార్చన తదితర పూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. శ్రీ దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా కొందరు భక్తులు దీక్ష తీసుకోగా దీక్ష తీసుకున్న భక్తులచే అర్చకుడు మాలా ధారణ చేయించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, భవాని మాల దీక్ష తీసుకున్న సభ్యులు పండుగ రాజేశ్వర్, పండుగ కనకయ్య, పర్శ రాజు, పండుగ రవి,పండుగ సత్తయ్య,పండుగ గణేష్, కుంట రమేష్, శ్రీపతి రాజు, మారపాక నాగరాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుచొక్కంరాములు,భక్తులుపండు బుచ్చయ్య,నారబోయిన గోపాల్, చల్ల విజేందర్ రెడ్డి, పండగ రాజేందర్, వీరస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## "దుర్గామాత సేవ"..లో బీఆరెస్ యువ నాయకుడు న్యాలా అశోక్ యాదవ్

**సంగెం,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి):**
మండలంలోని వెంకటాపురం గ్రామంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం రోజున నిర్వహించిన దుర్గామాత పూజలో యాదవ సంఘం కుల పెద్ద మనిషి గ్రామ బొట్టుదారుడు బీఆరెస్ యువ నాయకుడు న్యాలా అశోక్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఅశోక్ యాదవ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రోడ్డుపై బైఠాయించిన రైతులు

- అర్థరాత్రి నుంచి పిఎసిఎస్ సొసైటీ ముందు క్యూ కట్టిన రైతులు
- యూరియా దొరకక నిరాశతో రైతులు పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయింపు

రైతులకు అండగా నిలిచిన బిఆర్ఎస్

రైతులను శాంత పరిచిన మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి,రేగొండ ఎస్సైలు రాజేష్,సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి





**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 22:** రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా అందించడంలో విఫలం అయ్యాయని అంటూ రైతులు ప్రభుత్వలకు వ్యతిరేకంగా ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు.సోమవారం రెండు మండలాలకు చెందిన వివిధ గ్రామాల రైతులు తెల్లవారుజాము ఒంటి గంట నుంచే రైతు వేదిక,పిఎసిఎస్ సొసైటీ కేంద్రం దగ్గరకు రైతులు చేరుకొని యూరియా కోసం వేచి చూసిన యూరియా దొరకక పెద్ద సంఖ్యలో ఆందోళన చేపట్టారు.అర్ధరాత్రి నుంచి రైతులు ముఖాలను కడగకుండ రైతు కుటుంబాలు మహిళలు పిల్లలు యువకులు భారీ ఎత్తున తరలివచ్చి వేరువేరుగా క్యూ లైన్ లో నిలబడ్డారు.అప్పటికే క్యూలైన్లో నిలబడిన రైతులకు టోకెన్లు అందచేయగా,రైతు వేదిక భవనం వద్ద రైతులకు యూరియా టోకెన్లు అందిస్తారని ఎదురు చూసిన రైతులకు నిరాశ ఎదురు కావడంతో ఒక్కసారిగా రైతులు పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి పై పోలీస్ స్టేషన్ ముందు వందల సంఖ్యలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా రోడ్డుపై బైఠాయించారు.వారికి మద్దతుగా బీఆర్ఎస్ మండల నాయకులు కలవడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడడంతో,అప్పటికే మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి,ఏ ఈ ఓ లు,స్థానిక ఎస్ఐలు రాజేష్,సాయి త్రిలోకనాథ్ రెడ్డి,పోలీసులు అప్రమత్తమై వారిని శాంతింప చేశారు.అర్ధరాత్రి నుంచే యూరియా కోసం లైన్లు కట్టిన రైతులు అధికారుల,ప్రభుత్వం అసమర్ధతతోనే యూరియా అందించడం లేదని,చేతగాని ప్రభుత్వం గద్దె దిగాలంటూ రైతులు నినాదాలు చేశారు.యూరియా కోసం రోజుల తరబడి తిరిగిన అందకపోవడంతో వేసిన పంటలు కోల్పోయి,తాము అప్పుల ఊబిలో కూరుకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ,అందాల భామలకు కోట్లాది రూపాయలను ప్రజా ధనం దుర్వినియోగం చేసి,రైతులకు యూరియా అందించలేని అసమర్ధ పాలన గద్దె దిగాలంటూ రైతు బిల్లా కనికి రెడ్డి అన్నారు.రైతులు మహిళలు బిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సుమారు అర గంట పాటు రైతులు ధర్నా నిర్వహించారు.రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్ జామ్ అ య్యింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు రోడ్డెక్కిన పరిస్థితులు లేవన్నారు.రైతులకు యూరియా కూడా ఇవ్వలేకపోతున్న ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం అంటూ విమర్శించారు.సుమారు అరగంట పాటు రోడ్డుపై బైఠాయించడంతో స్థానిక ఏవో వాసుదేవ రెడ్డి,ఏఈఓలు,ఎస్ ఐ రాజేష్,సెకండ్ ఎస్ఐ సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి రైతులను శాంతింప చేసి యూరియా టోకెన్లు దొరకని రైతులకు,రానున్న యూరియా అందించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి,మాజీ సర్పంచ్ బిక్కు నాయక్,బండి రమేష్ గౌడ్,రైతు నాయకులు గోగుల చంద్రాకర్ రెడ్డి తదితరులు మహిళా రైతులను యువ రైతులను శాంతింప చేసి ధర్నా కార్యక్రమాన్ని విరమింపచేశారు.

## మద్యంతాగి బండి నడిపినందుకు వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా

**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట//**

మద్యం తాగి పట్టుబడిన సంఘటన నర్మెట్ట చౌరస్తా దగ్గర చోటు చేసుకుంది. ఎస్సై నైనాల నగేష్ తెలిపిన వివరాల ప్రకారం, చౌరస్తా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తుండగా బర్ల కార్తీక్ %ా/శీ%. ఐలయ్య వయస్సు.21, %శీఎి: ఐతీఱఙవతీ% అంక్షాపురం గ్రామం, తరిగొప్పుల మండలం తాగి బైక్ నడుపుతూ పట్టుబడగా అతనిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జనగామ కోర్టు నందు కోర్ట్ కానిస్టేబుల్ కెంగెర్ల రమేష్ ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట రామ్ నరసయ్య గారు ఒక రోజు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించగా కార్తీక్ ను జనగామ సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## బీజేపీ మండల అధ్యక్షుడు డీ.చంద్రమౌళి కి స్నేహితుల ఘనసన్మానం



**సంగెం,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి):** పరకాల నియోజకవర్గం సంగెం మండలానికి ఇటీవల బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన దామెరుప్పుల చంద్రమౌళి(సి.ఎం)ని స్నేహితులు సన్మానించారు.సోమవారం రోజున మొండ్రాయి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రమౌళి తో పాటు చదువుకున్న పాఠశాల మిత్రులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ..తమతోపాటు ఆడి పాడిన మిత్రుడు ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడు కావడం ఆనందంగా ఉందని అన్నారు.చంద్రమౌళి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ..స్నేహితులు తనను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు.స్నేహితులకు ఎలాంటి ఆపద వచ్చిన ముందు ఉండి సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పెంతెల నాగరాజు,సింగం చంద్రమౌళి,మామిండ్ల సంపత్,గుగులోత్ సారయ్య,గుగులోత్ జగన్,గుగులోత్ యాకుబ్,ఆకుల రాజు,సలేంద్ర శ్రీధర్,ఇమ్మడి పరమేష్,సలేంద్ర అనిల్,సలేంద్ర సునీల్,మేరుగు శ్రీకాంత్,పెండ్లి సంజీవ్,కాగితాల ప్రవీణ్,అన్నబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత, వినాయక శాశ్వత రేకుల షెడ్ నిర్మాణానికి 30 వేల విరాళం

### ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బడివాడ యూత్ కమిటీ సభ్యుల వినతి మేరకు సోమవారం శ్రీ రాజరాజేశ్వర ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి 30,000 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూదుర్గామాత, వినాయక మండపము శాశ్వత రేకుల షెడ్ నిర్మాణం కోసం బడివాడ యూత్ కమిటీ వినతి మేరకు దుర్గామాత, వినాయక మండపాలకు30,000 రూపాయలు విరాళం ఇస్తా అని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సాదాబై నామాను వినియోగించుకోవాలి... జిపిఓ. చాజు



**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట :**

నర్మెట మండల కేంద్రంలోని స్థానిక బొమ్మకూర్ గ్రామపంచాయతీలో కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో 98 సాదా బైనామ పత్రాలను అర్జీదారులకు జిపిఓ (గ్రామపంచాయతీ ఆఫీసర్) చాజు అందజేశారు. ఈనెల 27న తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి సంబంధిత పత్రాలను అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అర్జీదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేడారం చేరుకున్న సిఎం సెక్యూరిటీ టీమ్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్యూరిటీ టీం చేరుకున్నారు.కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారంలోపర్యటించనున్న నేపథ్యంలో పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్, సమ్మక్క– సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావుతో కలిసి సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సమ్మక్క– సారలమ్మ ఆలయం, కమాండ్ కంట్రోల్ రూంతో పాటు హెలిప్యాడ్ స్థలాన్ని, దాని పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు మంత్రి సీతక్క సూచించారు. మేడారంలో సిఎం రేవంత్ రెడ్డి తిరిగే ప్రాంతాలను ప్రత్యేక పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలు ఎలాంటి జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.

## ప్రజల మనసులను గెలుచుకున్న సేవా నాయకుడు గంగం నర్సింహా రెడ్డి

**నర్మెట సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి :** నర్మెట ప్రజల కోసం తన సేవా తపనను మరోసారి చాటుకున్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి గారు, తమ సొంత నిధులతో సీసీ రహదారి పనులను ప్రారంభించి స్థానికుల ప్రశంసలు పొందారు.జనగామ నుండి హుస్నాబాద్ వెళ్ళే ప్రధాన రహదారిలో, నర్మేట మండల కేంద్రం పాలకేంద్రం కల్వర్ట్ వద్ద, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ పనులు ప్రారంభమయ్యాయి.ప్రజల కోసం తన సొంత డబ్బు వెచ్చించి ముందడుగు వేసిన సేవా నాయకుడు గంగం నర్సింహా రెడ్డి గారు ప్రజల అభివృద్ధే నా అభిమతం అనే సంకల్పాన్ని మరోసారి నిరూపించారు. వాహనదారుల సౌకర్యం కోసం చేపట్టిన ఈ పనులు ప్రజల్లో ఆనందాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో నర్మేట ఎస్సై నైనాల నగేష్, మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మి నారాయణ, రాష్ట్ర ఓబీసీ సెల్ కార్యదర్శి పరిధుల యాదగిరి గౌడ్



ఎస్టీ సేల్ జిల్లా ఉపాధ్యక్షుడు భానోత్ బాలుసింగ్, మహిళా అధ్యక్షురాలు దేవుల భాగ్యలక్ష్మి, కిషన్ సేల్ మండల అధ్యక్షులు చేవుల పర్శరాములు,పి ఏసిఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, మంకేన మోహన్ రెడ్డి, ధన్నరపు విరారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రజ్ఞాపూరం శ్రీధర్, ఇట్టాబోయిన ప్రతాప్, తుంగా యాదగిరి, కొన్నే తిరుపతి, తీగుళ్ళ భూపతి రెడ్డి, శివరాత్రి మహేష్, గొట్టే రాజశేఖర్, గంగం రాజిరెడ్డి, జేరిపోతుల మధు, భానోత్ ఫిర్య, కొలిపాక సుధాకర్, రావుల కీషన్ తదితరులు.పాల్గొన్నారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**రాయపర్తి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయినాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో అమ్మవారు దుర్గాదేవి కొలువు తీరారు. అమ్మలగన్నా అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ సురారులమ్మ చాలా పెద్దమ్మ దుర్గమ్మ తల్లి రాకతో గ్రామాలన్ని పులకించిపోయాయి. ప్రతి సంవత్సరం రాయపర్తి మండల కేంద్రంలో దుర్గాదేవిని ప్రతిష్టించడం ఆనవాయతిగా మారింది. పది సంవత్సరాలుగా దుర్గమ్మను ప్రతిష్టించి పూజలు అందిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం దేవాలయంలో అమ్మవారు కొలువుతీరారు.అశ్వయిజ శుద్ధ పాద్యమి నుండి ఆశ్విజశుద్ధ దశమి వరకు నవరాత్రులు పూజలందుకున్న అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేస్తారు.సందర్భంగా అమ్మవారికి రోజు ఒక్క రీతిలో నైవేద్యాలను సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరిస్తారు. ఈ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలో యువకులు సుమారు 40 మంది మాల ధారణ చేసి దుర్గామాత దీక్షను స్వీకరించారు. ఈ వారం రోజులు మధు మాంసాలకు దూరంగా ఉంటూ దుర్గమ్మ సన్నిధిలో నిద్రిస్తూ పూజలలో మమేకమై గడుపుతారు. సోమ వారం రాయపర్తి మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో అమ్మవారిని ప్రతిష్టించారు. ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ పూజారి శ్రీ ఆరుట్ల రంగాచార్యులు, రామకృష్ణ ఆచార్యులు రమణాచార్యుల ఆధ్వర్యంలో పూజా అధికాలునిర్వహించారు.ఈ రోజైనా సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి ఆధ్వర్యంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.మైలారం గ్రామంలోని మన ప్రభుత్వ పాఠశాల ముందు ప్రాంగణంలో గత 3 సంవత్సరాలుగా బడి వాడ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజున అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు అనంతరం ప్రతిష్ఠాపన కార్యక్రమం జరుగుతుంది. తొమ్మిది రోజులు అమ్మవారు రోజుకు అలంకరణ చొప్పున ప్రత్యేక ఆకర్షణతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మొదటిరోజు సోమవారం అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. చివరి రోజైనా ఆశ్వయుజ శుద్ధ దశమి రోజున రాజరాజేశ్వర స్వామి అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వనున్నారు. సాయంత్రం అమ్మవారిని పూజా అధికారులు నిర్వహించి భజనలతో చెరువుగట్టుకు తీసుకువెళ్లి చెరువులో నిమజ్జనం చేస్తారని భక్తులు తెలిపారు. సందర్భంగా గ్రామంలో సందడి పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాల్వంచ కోటేశ్వర్, బొమ్మెర కళ్యాణ్ గౌడ్, వరుణ్, శశిధర్ రావు, వినయ్, సచిన్, నాగరాజు, శ్రావణ్ తదితరు యువకులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటా

### -తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



**వరంగల్,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి):** దుగ్గొండి మండలములోని దేశయపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ నాయకులు అరె సంక్షేమ సంఘం నాయకులు లాసాని రాజు తండ్రి కి.శే.సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని భరోసానిచ్చారు.నాగుర్ల వెంట అరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్,రైతు సంఘము రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్రావు,అరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగె శివాజీ,అరె సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెకారి రంగారావు,మాజీ జడ్పీటీసీ సుఖినే రాజేశ్వరరావు,దేశయపల్లె గ్రామ మాజీ ఎంపిటిసి రాజు,అరె సంక్షేమ సంఘం దుగ్గొండి మండల యూత్ అధ్యక్షులు మడతలపాటి కుమార్,అరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లండే రమేష్,అరె సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గుండెకారి రవికుమార్, రఘు,కొల్లూరి రాజు,బుసరి రమేష్,దేశాయిపల్లి టిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు చల్ల కిషన్,బొమ్మర మోహన్,శీలం దిలీప్,గ్రామ పార్టీ అధ్యక్షులు పుట్టల రవి,తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 22( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన వ్యక్తి గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నాడని వచ్చిన సమాచారం ప్రకారం కే. నరసయ్య హెడ్ కానిస్టేబుల్ సిబ్బందిని తీసుకొని మాదారం శివారులో పెట్రోలింగ్ చేయుచుండగా పీజీ తండాకు చెందిన బానోతు శీను ప్రజలను అనారోగ్యం పాలు చేస్తున్న గుట్కా అంబార్ ప్యాకెట్లను కిరాణా షాపుల్లో వేసి లాభం పొందుతుండగా పట్టుకొని పంచనామా చేసి ప్యాకెట్అతని వద్ద 30 వేల రూపాయలు గల విలువగలవి పంచుల సమక్షంలో సీజ్ చేసినానమని ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్తెలిపారు.



## అమ్మవారిని దర్శనం చేసుకున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలో కనకదుర్గదేవి శరన్నవరాత్రులలో భాగంగా మొదటి రోజు పురస్కరించుకొని సోమవారం రైల్వే స్టేషన్ దగ్గర ఉప్పలమ్మ గుడి, అంబేద్కర్ కాలనీ బొడ్రాయి దగ్గర అయ్యగారు పవన్ శర్మ, క్రిపాయింట్ శ్రీనివాస్, ఎండి అజ్జు భాయ్ ల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ మండపాల దగ్గరికి వెళ్లి కొబ్బరికాయ కొట్టి అమ్మ వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



## వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



**వరంగల్ తూర్పు సెప్టెంబర్ 22ప్రజాజ్యోతి:** 50 మైనారిటీ కుటుంబాలు బి ఆర్ ఎస్ లో చేరిక వరంగల్ తూర్పు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ చరిత్రలో విప్లవత్మక మార్పును చేపట్టడం జరిగినది "పార్టీ భవిష్యత్తు – కార్యకర్తల చేతుల్లోనే"గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీశాసనసభ్యులు నన్నపునేని నరేందర్వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబడింది.ఇకపై వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరదలచిన ప్రతి ఒక్కరూ, ఆయా డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమిష్టితీర్మానంమేరకేపార్టీలో చేర్చబడతారనిస్పష్టంచేయబడిందిఅనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఈ నిర్ణయం ద్వారా కార్యకర్తలకు ఉన్నతగౌరవంలభిస్తుంది.పార్టీవ్యవస్థలోపారదర్శకతపెరుగుతుంది.వ్యక్తిపర మైన ఆధిపత్యం తగ్గి సమిష్టి బలం పెరుగుతుంది.వరంగల్ తూర్పు నుండి ప్రారంభమైన ఈ విప్లవాత్మక మార్పు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో సరైన న్యాయం జరగనుంది.కార్యకర్తలకు విశ్వాసం మరియు నమ్మకం పెరుగుతుంది.కార్యకర్తలే బలం, కార్యకర్తలే నిర్ణయం!బీఆర్ఎస్లో చేరాలంటే% కార్యకర్తల గౌరవమే ప్రవేశ ద్వారం!కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అన్న సత్యానికి నిలువెత్తు నిదర్శనం బీఆర్ఎస్!అని నరేందర్ అన్నారు.పై నిర్ణయాల ప్రకారం ఈరోజు 41 డివిజన్లోని ముఖ్య కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కొత్తవారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన ముఖ్యులు మహమ్మద్ మసూక్, యాకూబ్, బియబాని,యాకూబ్ పాషా,నూరుద్దీన్,యాకూబ్ పాషా అఫ్జల్,మాసూక్,ఆసన్,ఖాజా అల్లాఉద్దీన్, అంకుష్,మైనారిటీ నాయకులు ఈ సమావేశంలో 41వ డివిజన్ ఇంచార్జిలు, ప్రముఖ నేతలు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో వేలం పాటలో కొన్న వస్తువులు మాజీమంత్రి దయాకర్ రావుకు అందజేత

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** ఇటీవల గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించిన సందర్భంలో కొడకండ్ల మండల కేంద్రంలోని జూబ్లీహిల్స్ యూత్, స్నేహ యూత్, హనుమాన్ యూత్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాధుల వద్ద నవరాత్రి ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో టవల్, పెన్నులు, వస్తువులను వేలంపాట ద్వారా దక్కించుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యం.డి. ఆసిఫ్ ఆ వస్తువులను సోమవారం మాజీ మంత్రి దయాకర్ రావు కొడకండ్ల మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయనకు టవల్ కప్పి, పెన్నును అందించారు. ఈ



సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు ఆసిఫ్ ను అభినందించారు.

# భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తామన్నారు, జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ , డీఎఫ్ఓ లావణ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటరెడ్డి, పరకాల ఆర్డిఓ కే.నారాయణ ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, నేషనల్ హైవే అథారిటీ, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్22:** గణపురం మండలంలోని ధర్మారావుపేట శివాలయం వేదికగా శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో అశ్వీజ మాసం శుక్లపక్షం బహుళ పాడ్యమి సోమవారం రోజునా దుర్గమతాను ప్రతిష్టించి పూజ కార్యక్రమాలకు అంకురార్పణ జరిగింది అని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. నవ దుర్గ వైభవంలొ భాగంగా మొదటి రోజు లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు



దర్శనం ఇచ్చిందని పూజ కార్యక్రమంలొ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అర్చకులు లంక కిషన్ శర్మ వచ్చిన భక్తులకు సంకల్పం చెప్పి తీర్థ ప్రసాదాలు ఇచ్చి అమ్మవారి తరుపున ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలొ సేవ సమితి సభ్యులు ఆకుల రవీందర్ వాలా నర్సింగరావు దూలం శంకర్ బెనికి రాజు సింగం రాజవిరు పూజారి కుమారస్వామి పనికెల శివకృష్ణ రత్నం మొగిలి పాలకుర్తి సాంబయ్య ఎల్లంకి రమేష్ గందే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# రేషన్ బియ్యం పట్టుకున్న ఎస్ఐ

**టేకుమట్ల సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్లమండలంలోని గర్మిళ్లపల్లి గ్రామ శివారులోని పెట్రోల్ పంపు వద్ద మహేంద్ర బొలెరో వ్యాన్ తో అనుమానస్పదంగా కనిపించిన చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన మోలుగురిగణేష్తండ్రి మొగిలి అతనికి సంబంధించినమహేంద్ర బొలెరో వ్యాన్ తనిఖీచేయగాఅందులోఅందాద35క్వింటాళ్ల రేషన్ బియ్యంఉండగా అట్టిబొలెరోవాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్నిసీజ్ చేసినట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.



# ఊకల్ సొసైటీలో నలుగురు డైరెక్టర్ల పై వేటు




**సంగెం,(గీసుగొండ),సెప్టెంబర్22(ప్రజాజ్యోతి):** గీసుగొండ మండలంలోని ఊకల్ సొసైటీలోని నలుగురు డైరెక్టర్ల పై జిల్లా సహకార అధికారి వేటు వేసారు.ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల పాలకవర్గాల గడువును పొడిగించగా పాలకవర్గ సభ్యులకు సంఘం లో ఎలాంటి అప్పులు ఉండకూడదని నిబంధన ఉంది.కాగా మండలంలోని ఊకల్ సొసైటీ లోని 12 మంది డైరెక్టర్లు ఉండగా నలుగురు డైరెక్టర్లలొ ఇద్దరు డైరెక్టర్లకు పంట రుణాలు..మరో ఇద్దరి డైరెక్టర్లకు మధ్యకాలిక రుణాలు ఉన్నాయి.ఈ రుణాలు చెల్లించకపోవడంతో వారి డైరెక్టర్ల పదవిని రద్దు చేస్తూ డిసిఓ ఆదేశాలు జారీ చేశారని ఊకల్ సొసైటీ సీఈఓ ఉప్పుల రమేష్ బాబు తెలిపారు. తొలగించిన డైరెక్టర్లలో ఊకల్ డైరెక్టర్ మండల వీరాస్వామీ,మనుగొండ డైరెక్టర్ మేకల రాజ్ కుమార్,మొంద్రాయి డైరెక్టర్ చెవ్వ పాపయ్య,విశ్వనాధపురం డైరెక్టర్ భూక్య నిమ్మకు డిసిఓ నోటీసులు ఇచ్చి తొలగించినట్లు సిఈఓ తెలిపారు.

# లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయి

## పార్టీలకతీతంగా పేదలకు ప్రాధాన్యత కల్పించాలి

## డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ ఆరోపణ

**ఆత్మకూరు, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**



ఇందిరమ్మ ఇండ్లు, పాడి గేదెల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొదలగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని అర్హులైన నిరుపేదలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకే పెద్ద పీట వేస్తున్నారని, అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ కోరారు. ఈ మేరకు నాగయ్య పల్లి గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేదల దరఖాస్తులను డీఎస్పీ, డీబిఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీసులోని జూనియర్ అసిస్టెంట్ సందీప్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగయ్య పల్లి గ్రామానికి చెందిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ వారికే ప్రాధాన్యత కల్పించి అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేశారని ఈ విషయం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేసిన నిజనిర్ధారణలో తేలిందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే పారదర్శకంగా జరగాలని, పార్టీలకతీతంగా పేదలకు ప్రాధాన్యత కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని ప్రశ్నిస్తున్న ప్రజాసంఘాల నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అంచవేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులారా ఖబర్దార్, ప్రశ్నించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, ప్రజాస్వామ్యం విలువలకు స్ఫూర్తి అని, మీ అక్రమాలను ప్రశ్నిస్తే జీర్ణించు కోకుండా బెదిరింపులకు పాల్పడతూ తప్పుడు ఆరోపణలు చేస్తారా..? అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మైదం రవి మహారాజ్ ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డిఎస్పి మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, జిల్లా నాయకుడు ఎస్కే సలీం, నాగయ్య పల్లె గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, నాయకులు మాదాసి రాజశేఖర్, మాదాసి సరిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని బాలా త్రిపురసుందరిగా అలంకరించి పూజాకార్యక్రమాలు

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య జ్యోతి ప్రజ్వలన చేసి నవరాత్రులు ప్రారంభించారు

హన్మకొండ 22 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో 2025 విశ్వావసు నామ సంవత్సర శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 4 గంటలకు నిత్యాహ్నికాలు అనంతరం అర్చకులు ఉత్సవానుజ్ఞ ప్రార్థన జరిపారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్సవ పూర్వాంగ విధులు నిర్వహించి అమ్మవారికి పూర్ణాభిషేకం చేశారు.పంచామృతాలు, పంచోధకాలు, ఔషధ ద్రవ్యాలు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలతో రెండు గంటల పాటు సాగిన అభిషేకం భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. అనంతరం నవరాత్రులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు, భక్తులు ఘన స్వాగతం పలికారు.తరువాత భేరీ పూజ అనంతరం ఉత్సవాల ధ్వజారోహణం జరిగింది. అమ్మవారిని బాలాత్రిపురసుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం వృషభ వాహన సేవలో, సాయంత్రం మృగ వాహన సేవలో ఊరేగింపులు నిర్వహించారు. వృషభ వాహన సేవలో దర్శనం ధర్మశ్రద్ధను, మృగ వాహన సేవలో దర్శనం మనస్సుకు ఏకాగ్రతను ప్రసాదిస్తుందని భద్రకాళి శేషు తెలిపారు.ఈ రోజు ఉభయదాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త బాసాని విశ్వప్రకాశ్%-%శోభ దంపతులు, బాసాని సాయి వీక్షిత్



రాజ్%-%డాక్టర్ నిహంతి దంపతులు, బాసాని కావ్యత్, దొంతుల కృష్ణారెడ్డి%-%సుధా దంపతులు, తోట కిరణ్ కుమార్%-%కీర్తి దంపతులు, మహేష్ జాజు%-%భావన జాజి దంపతులు, దేవరాజ్ బజాజ్%-%సుశీల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలకు అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు.రాబోయే రోజుల్లో వేదపారాయణం, మారుతి యాగం, శతచండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ, సుదర్శన, సౌర, మహాలక్ష్మి, దశమహావిద్య, దుర్గ, సరస్వతి యాగములు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అని శ్రీ భద్రకాళి దేవాలయ కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ రాముల సునీత తెలియచేశారు.

# హామీలను నెరవేర్చి వరంగల్‌లో అడుగు పెట్టాలి: పెద్ది

హన్మకొండ 22 సెప్టెంబర్(ప్రజాజ్యోతి): హన్మకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రేపు మేడారం పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నట్టు కాంగ్రెస్ ప్రకటించింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే మేడారంలో అడుగుపెట్టాలి.ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టితో ముగ్గురు మంత్రులు బతుకమ్మను అవమానపరిచారు.సమ్మక్క సారలమ్మ ప్రతిరూపాలైన మహిళల సాక్షిగా బతుకమ్మను అవమానపరిచారు.సద్దుల బతుకమ్మ, సజ్జల బతుకమ్మ అని మంత్రులు మాట్లాడారు.. 6 గ్యారెంటీలు, రేవంత్ రెడ్డి పాటలు వేసి బతుకమ్మను వేలాది ఆడబిడ్డల సాక్షిగా అవమానపరిచారు.తెలంగాణ ఉద్యమంలో.. రాష్ట్ర సాధనలో స్ఫూర్తినిచ్చిన బతుకమ్మను అవమానపరిచిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు క్షమాపణ చెప్పాలి.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇవాళ 250 చోట్ల యూరియా కోసం క్యూలైన్లలో నిలబడ్డారు.. కాంగ్రెస్ పరిపక్వత లేని విధానాల వల్ల యూరియా కోసం వృద్ధులు, మహిళలు చంటి బిడ్డలతో ఎదురు చూస్తున్నారు .. ఇవాళ ఒక్కరోజే లక్షన్నర పైచిలుకు మంది రైతులు యూరియా కోసం బారులు తీరారు.సకాలంలో యూరియా అందించక పంటలు ఎర్రబారాయి.. పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది.లక్షా 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని ప్రభుత్వం చెప్తోంది.. వారం పది రోజుల తర్వాత యూరియా ఇస్తే ఏం ఉపయోగం ?.. అదను తప్పితే యూరియా ఏం చేసుకోవాలి.బ్లాక్ మార్కెట్లకు తరలుతున్నా యూరియా మీద ఒక్క సమీక్ష పెట్టలేదు.వివిధ రకాల పంటలు 50 శాతం మేర పంట దిగుబడి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తగ్గింది.. వరంగల్ గ్రెయిన్ మార్కెట్ లో మొక్కజొన్న కొనే దిక్కు లేదు.50 శాతం తగ్గిన దిగుబడికి సీఎం రేవంత్ రెడ్డి భాధ్యత వహించాలి.దిగుబడి తగ్గిన పంటలపై ప్రభుత్వం సర్వే చేయాలి.. ఇందులో సన్న చిన్నకారు రైతులు ఎక్కువ ఉన్నారు.పంట ఏదైనా దిగుబడి తగ్గిన వాటికి రూ. 25 వేలు సబ్సిడీ రూపంలో నష్టపరిహారం ఇవ్వాలి.గతంలో ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ స్వయంగా పరిశీలించి నష్ట




పరిహారం ఇచ్చారు.మేడారం సమ్మక్క సారలమ్మ సాక్షిగా రైతులకు రేవంత్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారు.. మీ ప్రమాణం విఫలం అయింది.. మీ హామీలు అమలు కాలేదు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇంకా రూ. 275 కోట్ల పంట బోనస్ పెండింగ్ లో ఉంది.. రుణ మాఫీ 46 శాతం మించలేదు.రేవంత్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలి.. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అయింది.స్వతంత్రం వచ్చినప్పటి నుంచి లేని యూరియా కోసం ఎప్పుడూ రైతులు ఇంత ఇబ్బంది పడలేదు.రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద వేసిన ఒట్లు.. సెంటిమెంట్ తో రాష్ట్రంలో అశాంతి నెలకొంది.ఒట్ల కోసం నిలబడే క్యూ లైన్లను తలపించేలా యూరియా క్యూ లైన్ లు ఉంటున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి లేదుస్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ప్రాంత ప్రజలు తీర్పు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేలా ఇస్తారు.దేవాదుల ఫేజ్ 3లో భాగంగా రామప్పను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేశారు.రామప్ప - లక్నవరం నుంచి జంపన్న వాగుకు గోదావరి నీళ్లు ఇచ్చేలా ప్రణాళిక చేశారు.రామప్ప - లక్నవరం ప్రాజెక్టు మీద రేవంత్ రెడ్డి రివ్యూ చేసి స్పష్టమైన ప్రకటన చేయాలి.రాబోయే జాతరకు గోదావరి జలాలు జంపన్న వాగు ద్వారా మేడారం జాతరకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.సమావేశంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, సల్వాజీ రవీందర్ రావు, రెంటాల కేశవ రెడ్డి, శరత్ చంద్ర, సారయ్య, పెరికారి శ్రీధర్ రావు, విజయ్ రెడ్డి, శ్రీకాంత్ చారి, చాగంటి రమేష్, గౌస్ , దేవమ్మ, సారిక తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్స్ అదనపు డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన బాలస్వామి

హన్మకొండ 22 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి). వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్, ఆపరేషన్ విభాగం నూతన అదనపు డీసీపీగా జి. బాలస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్ఛాలను అందజేశారు.అదనపు డీసీపీ బాలస్వామి గతం వరంగల్ పోలీస్ కమిషరేట్ లో ట్రాఫిక్ ఏసీపీగా సమర్థవంతంగా పనిచేశారు.



## బంధువుల మెప్పుకోసం రైతన్నకు మొండి చేయి

### ఏఈఓ కాటం రాజు వ్యవహారం





పరకాల, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):హనుమకొండ జిల్లా నాగారం క్లస్టర్ పరిధిలోనివ్యవసాయానికి అవసరమైన యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ నాగారం ఏఈఓ కాటం రాజు మాత్రం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తన బంధువులకు కమలాపూర్ మండలానికి యూరియా బస్తాలు పంపించాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక సమాచారం ప్రకారం, రైతులకు రేషన్ చేసే యూరియాలో నుంచి దాదాపు 08 బస్తాలు తన బంధువుల కోసం కమలాపూర్ మండలం శనిగరం పంపించడంతో రైతులు ఆ వెహికల్ ని వెంబడించి నడికూడలో పట్టుకున్నారు. ఈ చర్యపై రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు."గ్రామానికి చెందిన రైతులకు బస్తాలు ఇవ్వాలంటే రూల్స్ అంటాడు. కాలు మొక్కిన బస్తాలు ఇయ్యనని తన బంధువులకి ఇచ్చేటప్పుడు ఆ రూల్స్ అతనికి గుర్తుకు రావటంలేదని కనిపిస్తోంది," అని మండిపడ్డారు నాగారం రైతు బొజ్జం తిరుపతి."రైతుల కోసం రాసిన యూరియా... అధికారుల బంధుత్వ బంధాలలో చిక్కుకుపోవడం దారుణం. ఇది కేవలం అన్యాయం కాదు, నేరం," అని మరో రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై గ్రామస్థాయిలో తీవ్రమైన చర్చ జరుగుతుండగా, ఏఈఓ కాటం రాజుపై తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ శాఖపై రైతుల నమ్మకాన్ని కోల్పోకుండా ఉండాలంటే ఈ వ్యవహారంపై చురుకైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిపై పరకాల మండలం వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

## జిల్లా కలెక్టర్ కు ఓసీత్రీ కార్మికుల సమస్యపై వినతిపత్రం అందజేత

### ఓసీ త్రి (డ్రైవర్స్ )నాయకులు కార్మికులు బ్లాస్టింగ్ కార్మికులు

గణపురం (ప్రజాజ్యోతి సెప్టెంబర్22:గణపురం మండల పరశురాంపల్లి పరిధిలోని ఓసీ త్రి లో పనులు నిర్వహిస్తున్న ఎస్విఈసి కంపెనీ లో పని చేస్తున్న కార్మికులు గత నాలుగు రోజులుగా వారి సమస్యలపై విధులను బహిష్కరించారు. ఈ విషయమై కార్మికులు తమ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కు యూనియన్ నాయకులు కార్మికులు అందజేశారు.డిమాండ్లు తీర్చేవరకు విధులను బహిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు అలాగే ఓసీ త్రి బ్లాస్టింగ్ యూనియన్ నాయకులు కార్మికులు కలెక్టర్ గారికి వారి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు వినతిపత్రం లో డిమాండ్స్ తీర్చేవరకు విధులను బహిష్కరణ చేస్తున్నట్లు యూనియన్ నాయకులు కార్మికులు తెలిపారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా మరోసారి మోడెం ఉమేష్ గౌడ్.

### గౌడ సంఘం అధ్యక్షునిగా తడక మల్లేష్ గౌడ్



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 22:**
గీత కార్మికుల ఐకమత్యం,అభివృద్ధికి నిదర్శనంగా ప్రతి గీత కార్మికుడు కృషి చేయాలని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మోడెం ఉమేష్ గౌడ్ పేర్కొన్నారు.గీతా కార్మికులు ప్రతి ఏటా మాదిరిగానే తాటి చెట్లు ఎక్కే కార్మికులు అక్టోబర్ మాసంలో కొత్త తాళ్లను ఎంపిక చేసుకునే సందర్భంగా సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో చైర్మన్ ఉమేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన ఆలయ కమిటీ చైర్మన్ తో సహా సభ్యులను ఎన్నుకోగా,గౌడ సంఘం అధ్యక్షులుగా తడక మల్లేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆలయ చైర్మన్ గా మరోసారి ఉమేష్ గౌడ్ ఎంపిక కాగా,సభ్యులుగా పాలకుర్తి శ్రీను గౌడ్,కొండ మల్లయ్య గౌడ్,గుండెబోయిన రాజు గౌడ్,మాడగాని సారయ్య గౌడ్,గండి వెంకన్న గౌడ్,మాడగాని శంకర్ గౌడ్,మోటపోతుల సంతోష్ గౌడ్,భైరగాలి రాజేందర్ గౌడ్,ఓరుగంటి తిరుపతి గౌడ్ ఆలయ సభ్యులుగా ఎన్నిక కాగా,గౌడ సంఘం అధ్యక్షులుగా మల్లేష్ గౌడ్ తో పాటు కొండ తిరుపతి గౌడ్,బండి కొమురయ్య గౌడ్,మాడగాని సమ్మయ్య గౌడ్,మచ్చిక కుమారస్వామి గౌడ్,పోడేటి మొగిలి గౌడ్,గండి తిరుపతి గౌడ్,తడక సతీష్ గౌడ్,కత్తి శంకర్ గౌడ్,తాళ్ల పెల్లి సుధాకర్ గౌడ్ లను గీత కార్మిక నాయకుల సూచన మేరకు ఎన్నుకోవడం జరిగిందని ఆలయ చైర్మన్ ఉమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఉమేష్ గౌడ్ మాట్లాడుతూ.. గీతా కార్మికులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని,కార్మికుల కుటుంబంలో ఇలాంటి ఆపదలు వచ్చిన మందుండాలని,అభివృద్ధిలో మనవంతు సహకారాన్ని ఎప్పటికీ అందిస్తూ ముందుకు సాగాలని ఉమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

## రైతులను ఇబ్బందులకు గురించేస్తున్న ప్రభుత్వం

### ధర్మసామాజ్ పార్టీ కార్యదర్శి కండే రవి



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్22:**గణపురం మండల కేంద్రంలో యూరియా బస్తాల కోసం రైతులు తెల్లవారుజామున ఒకటి, రెండు, గంటల నుండి యూరియా బస్తాల కోసం పడికాపులుకాయడం జరిగింది సొసైటీ వారు కానీ, పోలీసు యంత్రాంగం కానీ అక్కడ లేకపోవడం వల్ల ఒక్కసారిగా లోపలికి వెళ్లి తొక్కిసలాటకు గురి కావడం జరిగింది. గత వారం రోజుల నుండి సొసైటీకి యూరియా బస్తాలు రాక ఈ దుస్థితి దాపురించింది. గతంలో కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మండలానికి వచ్చి పోవడం జరిగింది .వారు గణపురం మండలానికి వస్తే రైతులకు జరిగిన ప్రయోజనం ఏమిటో జరిగిన పరిస్థితి చూస్తుంటే అర్థం అవుతుంది పలుమార్లు అధికారులు వచ్చి పోతే ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు అది ప్రచార ఆర్భాటం తప్ప క్రియా రూపం లోకి వచ్చినప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం జరుగుతుంది నియోజకవర్గం ఎమ్మెల్యే స్వంత మండలం గణపురం అభివృద్ధి పరుగులు పెడుతుంది, అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు అని మాట్లాడుతున్నారు అభివృద్ధి అంటే యూరియా దొరకక పంటలు నాశనం అవుతున్నాయి ఆయకట్టు రోడ్లు నిర్మాణం చేయకపోవడం రైతులకు ఇబ్బంది కలుగుతుంది నెల రోజుల నుండి రైతు కంటికి నిద్ర లేదు. మీకు రైతుల పైన నిజమైన ప్రేమ గౌరవం ఉంటే ఇప్పటికైనా ఎగ్రామానికి ఆ గ్రామానికి లిస్టులను సేకరించి మొత్తం ఎన్ని యూరియా బస్తా లు అవసరం ఉన్నాయో తెప్పించి రైతులకు అందజేయాలి లేని పక్షంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల్లో మండలంలోని రైతులందరి తో కలిసి ధర్నా కార్యక్రమాన్ని చేపడతాం వచ్చే స్థానిక ఎలక్షన్లో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవదుర్గమ్మ గుడికి భక్తుల సౌకర్యార్థం బెంచీల బహుకరణ

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్ 22:**
కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో సోమవారం నుండి నవదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. కాగా ఈ ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రానికి చెందిన స్నేహ యూత్ అసోసియేషన్ సభ్యులు దుర్గమ్మ ఆలయం ముందు భక్తులు, ప్రజలు సేద తీరడం కొరకు..తమ వంతుగా బెంచీలను బహుకరించారు.ఈ సందర్భంగా వారు నవరాత్రి ఉత్సవాల మొదటి రోజు గుడిలో బెంచీలను వేసి, అమ్మవారి ఉత్సవాలకు వెయ్యి రూపాయల నగదు అందించారు.యూత్ అధ్యక్షుడు ఆవుల రాజు మాట్లాడుతూ...జిల్లాలోనే నెలకొన్న ఏకైక దుర్గమ్మ గుడిలో భక్తుల సౌకర్యార్థం తమ వంతు సహకారం అందిస్తున్నట్లు పేరొన్నారు. అలాగే దుర్గమ్మ గుడిని మండల నాయకులు, అధికారులు అన్నివిధాల అభివృద్ధి చేయాలని కోరారు. యూత్ తరుపున ఎల్లవేళల గ్రామ శ్రేయస్సు కొరకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకుడు యూత్ పేరు మీద అర్చన చేసి, యూత్ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ భక్త కమిటీ గౌరవ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, ఆలయ భక్త కమిటీ అధ్యక్షుడు కరెట్లపల్లి రాజేందర్, నిమ్మల రాజు, గ్రామ పెద్దలు పేర్వల వెంకటేష్, ఆవుల దేవేందర్, మానూరి రాజేందర్, దుమాల కిషన్, యూత్ సభ్యులు పకిడే నవీన్, పాల్గొన్నారు.

## స్థాయి కి మించి మాట్లాడితే ఖబర్దార్.

### అధికారులను,కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపు లో పెట్టలేని అసమర్థుడు ఎమ్మెల్యే



**టేకుమట్ల సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్ల మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడిన మాటలను ఖండించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్.వారు మాట్లాడుతూ విచ్చల విడిగా ఇసుక దోపిడీ చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎమ్మెల్యే, జడ్పీటీసీ పదవి లో ఉండి ప్రజలకు వచ్చిన బియ్యాన్ని అమ్ముకొని పందికొక్కుల మెక్కింది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కాదా అధికారం రాక ముందు నీతో తిరిగిన మీ కార్యకర్తలకు సరిగా బండి కూడా లేదు ఇప్పుడు కార్లల్లో తిరగడానికి డబ్బు ఎలా వచ్చిందో ప్రజలకు తెలుసు, కార్యకర్తలే అలా సంపాధించారంటే ఇంకా మీరు ఎమ్మెల్యే గాఎంతసంపాదించారో ప్రజలుగమనిస్తున్నారు భూపాలపల్లి లో అధికారులను,బిసినెస్ చేసుకునే వాళ్ళను బ్లాక్ మెయిల్ చేసి డబ్బు దండుకొని బినామీల పేర్లతో ఆస్తులుసంపాధించుకున్నది.జిల్లాప్రజలకుతెలుయదుఅనుకుంటున్నావా.ఇప్పటికైనా అక్రమ ఇసుకను అరికట్టాలి.ఇందిరమ్మ ఇండ్లు,గుడులు,బడుల పేరుతో ఇసుకనుడంపు చేసి సిగ్గు లేకుండా అమ్ముకుంటున్నారు.జిల్లా లో పని చేస్తున్న అధికారులు ఎమ్మెల్యే కు బానిసలుగామారవద్దు.మీ ఆత్మ గౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ కి తాకట్టు పెట్టకండి.ప్రజల సమస్యలు తీర్చడానికి మాత్రమే పని చేయాలి అని అన్నారు.అన్ని పార్టీలు మారిన ఊసరవెల్లి గండ్ర సత్యనారాయణ రావు, గండ్ర వెంకటరమణారెడ్డి గురించి మాట్లాడే అర్హతమీకులేదన్నారు.గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి నియోజకవర్గానికి రెండు సార్లు శాసన సభ్యుని గా ప్రజలకు సేవ చేశారన్నారు. గ్రామాల ల్లో సర్పంచులు లేక గ్రామాలాన్ని చీకటి మయంతో ఉన్నాయన్నారు.అధికారంలో ఉండి స్థానిక సంస్థల ఎన్నికలునిర్వహించేలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు ప్రజలు తగిన బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,మండల?? ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు పోతనవేణి ఐలయ్య, ఆది రఘు,కొలిపాక రాజయ్య,బందెల నరేష్,పొన్నం చెంద్రయ్య,ముఖ్య నాయకులు బొడ్డు సదానందం,నిమ్మల స్వామీ,లాడి రవిందర్,బోనాల సతీష్,పసరగొండ. లక్ష్మణ్,నానవేణి కుమార్,గిరవేణి భాన్కర్,సాదా మహేందర్,నానవేణి అరుణ్,మామిండ్ల ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షునిగా

### శనిగరపు రాజేందర్



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్22:**
తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవం ఉమ్మడి వరంగల్ ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా డాక్టర్ మధు పాక ఎల్లయ్య రాగా ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జై భీమ్ నినాదాలతో నీలిరంగు జెండాను ఎగురవేసి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకు భారీ ర్యాలీ తీసి ఘనంగా నిర్వహించడం జరిగింది అంబేద్కర్ ఆశయ సాధనకు పేబ్యాక్ ది సొసైటీ నినాదంతో అంబేద్కర్ వాదాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లి రాజ్యాంగంలో రాసిన హక్కులను రిజర్వేషన్లను మహిళా హక్కులను కార్మిక ఉద్యోగ హక్కులను తెలుపుతూ అంబేద్కర్ సంఘాలను అంబేద్కర్ వాదానికి కృషి చేస్తున్న జయశంకర్ భూపాలపల్లి గణపురం మండలం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ శాలువాతో సన్మానించి ఉత్తమ మండల అధ్యక్షుడిగా ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది నాకు ఈ అవార్డు అందించిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ సలహాదారులు డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రైతు రమేష్ కుమార్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య సీనియర్ నాయకులు కొమ్ముల సురేందర్ పాల్గొన్నారు.

## కెటిపిపి లో కొలువుదీరిన దుర్గామాత

గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్22: మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా సోమవారం దుర్గామాతను నెలకొల్పారు. చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగఢ ప్రకాష్ దంపతుల ఆధ్వర్యంలో



కెటిపిపి దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ కెటిపిపి విద్యుత్ కేంద్రం లో దాదాపు 2 వేల మందికి పైగా ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. అన్ని కుటుంబాలను సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఆడుతూ పాడుతూ విధులు నిర్వహించేలా క్షేమంగా ఉండేలా చూడాలని ఆ దుర్గాదేవి ని కోరుకున్న మన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్స్, దుర్గాదేవి ఉత్సవ కమిటీ, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- తూర్పుకు చెందిన 50 మైనారిటీ కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక
- పార్టీ భవిష్యత్తు కార్యకర్తల చేతుల్లోనే
- వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబడింది. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



కార్యకర్తలు వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో చేరారు. వారికి నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఈ నిర్ణయం ద్వారా కార్యకర్తలకు ఉన్నత గౌరవం లభిస్తుంది. పార్టీ వ్యవస్థలో పారదర్శకత పెరిగి, వ్యక్తిపరమైన ఆధిపత్యం తగ్గి సమిష్టి బలం పెరుగుతుంది. వరంగల్ తూర్పు నుండి ప్రారంభమైన ఈ విప్లవాత్మక మార్పు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో సరైన న్యాయం జరగనుంది. కార్యకర్తలకు విశ్వాసం మరియు నమ్మకం పెరుగుతుంది. కార్యకర్తలే బలం, కార్యకర్తలే నిర్ణయం అని అన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అన్న సత్యానికి నిలువెత్తు నిదర్శనం బీఆర్ఎస్ అని నరేందర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్యులు మహమ్మద్ మసూక్, యాకూబ్, బియబాని, యాకూబ్ పాషా, నూరుద్దీన్, యాకూబ్ పాషా అఫ్జల్, మాసూక్, ఆసన్, ఖాజా అల్లావుద్దీన్, అంకుష్,మైనారిటీ నాయకులు ఉన్నారు. ఈ సమావేశంలో 41వ డివిజన్ ఇంచార్జిలు, ప్రముఖ నేతలు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ త్రిశక్తి పీఠంలో ఘనంగా దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):వరంగల్ నగరంలోని గోపాల స్వామి గుడి సమీపంలో ఉన్న శ్రీ మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి దేవాలయంలో ఉన్న శ్రీ త్రిశక్తి పీఠంలో సోమవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. సోమవారం అమ్మవారు బాలా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ పూజ, సర్వతోభద్ర మండల పూజ, కలశస్థాపన, శ్రీ చక్ర పంచామృత అభిషేకము, చతుష్షష్టి పూజ, మహా మంగళహారతి మరియు శ్రీ మహాగణపతి హోమం మహా వైభవంగా నిర్వహించామని



దేవస్థాన అర్చకులు ఉష అనిల్ కుమార్ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు

గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్22: గణపురం మండలంలోని ధర్మారావుపేట శివాలయం వేదికగా శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో అశ్వీజ మాసం శుక్లపక్షం బహుళ పాడ్యమి సోమవారం రోజునా దుర్గమతాను ప్రతిష్టించి పూజ కార్యక్రమాలకు అంకురార్పణ జరిగింది అని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. నవ దుర్గ వైభవంలో భాగంగా మొదటి రోజు లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిందని పూజ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అర్చకులు లంక కిషన్ శర్మ వచ్చిన భక్తులకు సంకల్పం చెప్పి తీర్థ ప్రసాదాలు ఇచ్చి అమ్మవారి తరుపున ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు ఆకుల రవీందర్ వాలా నర్సింగరావు దూలం శంకర్ బెనికి రాజు సింగం రాజవీరు పూజారి



కుమారస్వామి పనికెల శివకృష్ణ రత్నం మొగిలి పాలకుర్తి సాంబయ్య ఎల్లంకి రమేష్ గండే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## సఖి అవగాహన కార్యక్రమంలో చింతలపల్లి గ్రామస్తులు

**మహిళ శిశు సంక్షేమ శాఖ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో.**

ఎల్కతుర్తి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి మండలం చింతపల్లి గ్రామస్తులు హన్మకొండ,వివో కమ్యూనిటీ హాల్ లో జరిగిన మహిళ శిశు సంక్షేమ శాఖ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం. సఖి సెంటర్ ప్రతినిధులు మాట్లాడుతూ సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ ప్రతినిధులు అనూష ,కరుణ,పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను వివరించడం జరిగింది. ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది సఖి సెంటర్ సిబ్బంది 24




గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది ఈ సదస్సులో వి వో ఏ ఏమీమా ఎస్ హెచ్ జి గ్రూప్ లీడర్స్ మెంబర్స్ లు పాల్గొన్నడం జరిగింది.

## నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటన



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):: ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నడుంబిగించింది.ఇంతకాలం మేడారం జాతరకు ప్రభుత్వాలు తాత్కాలిక ఏర్పాట్లు చేసేవి. జాతర నిర్వహణపై సమీక్షకు సైతం గతంలో ముఖ్యమంత్రులు పెద్దగా శ్రద్ధ చూపేవారు కాదు. తొలిసారిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లపై ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం రోజు మేడారం క్షేత్ర స్థాయి సందర్శనకు సీఎం వెళుతున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయికి వెళ్లి జాతరకు ముందే ఏర్పాట్ల ప్రణాళిక, ప్రతిపాదనలను పరిశీలించటం ఇదే తొలిసారి. మేడారం పూజారులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై ముఖ్యమంత్రి మంగళవారం మేడారంలో సమీక్ష నిర్వహించనున్నారు. ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం... బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగవద్దనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతి నిర్మాణం.. ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో ప్రభుత్వం చేపట్టనుంది. నిర్మాణాల్లో విలువైన గ్రానైట్, లైమ్‌స్టోన్ రాళ్లను వాడనున్నారు. పురాతన ఆలయాల పునఃనిర్మాణం, ప్రసిద్ధ ఆలయాల్లో అభివృద్ధి పనుల్లో ప్రసిద్ధుడైన స్థపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను మేడారం అభివృద్ధి పనులకు ప్రభుత్వం వినియోగించుకుంటోంది. గతంలో ముఖ్యమంత్రులు, మంత్రులు జాతరకు వెళ్లడం... దర్శనాలతో సరిపుచ్చేవారు. మేడారం అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ వహించలేదు. ఈసారి అందుకు భిన్నంగా ప్రపంచ పటంలో జాతరకు మరింత వన్నె తేవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఆదివాసీల సంప్రదాయాలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేడారం జాతరను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఇటీవలే సీఎం అధికారులను ఆదేశించారు. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగింది. వీకెండ్, సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత పెరుగుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన వసతి, సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. మేడారం అభివృద్ధి పనులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయటంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం ఊతమివ్వనుంది. ఫలితంగా మేడారం సమీపంలో ఉన్న రామప్ప, ఇతర ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

# సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను విజయవంతం చేయండి

**- నగర మేయర్ సుధారాణి ని కోరిన ఉర్సు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ, దసరా రావణవధ ఉత్సవాలను విజయవంతం చేయుటకు సహకరించాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణిని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఉత్సవ కమిటీ సభ్యులు మేయర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను దిగ్విజయంగా కొనసాగడానికి రంగలీలా మైదానంలో కార్పొరేషన్ నుండి విద్యుత్ లైట్లు, మైక్, త్రాగు నీటి వసతి, ఆర్చీలు, సీసీ కెమెరాలు, శానిటేషన్, గజ ఈత గాళ్ళు, ప్రజలు వచ్చేదారిలో అంతర్గత రోడ్లు నిర్మాణం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని తెలిపారు. దసరా ఉత్సవాలలో పాల్గొనే ప్రజలకు సౌకర్యవంతమైన సీటింగ్, వీవీఐపీలకు ప్రత్యేక వసతులతో బ్యారికేడింగ్ లో గ్యాలరీలలో సీటింగ్ ఏర్పాట్లు చేసి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మేయర్ కు గత సంవత్సరం వేడుకలకు సంబంధించిన ఫోటో ఆల్బమ్ ను మేయర్ కు అందజేశారు. మేయర్ ను కలిసిన వారిలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయబాబు, ప్రధాన కార్యదర్శి మేడిద మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి వెలిదే శివమూర్తి, ట్రస్టీ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనే రాంప్రసాద్, పొగాకు సందీప్, దామరకొండ వెంకన్న, బత్తిని అఖిల్ గౌడ్, కార్యదర్శులు పుదరి అజయ్, నాగపురి అశోక్, మహేష్, గట్టు గోవర్ధన్, బిట్ల క్రాంతి, నాగపురి సంతోష్, బత్తిని రంజిత్, కార్యవర్గ సభ్యులు గట్టు రమేష్, మనోహర్, చరణ్, మహేష్, సంతోష్, ఆదిత్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ ఎత్తివేత

**- వరంగల్ 2 డిస్ట్రిక్ట్ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న ఏజెంట్లు**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ ఎత్తివేత సెప్టెంబర్ 22 తేదీ నుంచి అమలులోకి వచ్చింది. ఈ సందర్భంగా సోమవారం వరంగల్ 2 డిస్ట్రిక్ట్ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో లియాఫీ 1964 యూనియన్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బ్రాంచి సీనియర్ బ్రాంచి మేనేజర్ పీ హనుమంతు పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం పాలసీదారులకు, ఏజెంట్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ బి ఎం హనుమంతు మాట్లాడుతూ 2047 వరకు భారతదేశంలో 90 శాతం మంది ప్రజలను బీమాకు దగ్గర చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం బీమా పాలసీలపై జీఎస్టీ ఎత్తివేత నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ రంగ బీమా సంస్థ అయిన ఎల్ఐసి లో జీవిత బీమా పాలసీలు చేసుకుని తమ కుటుంబాలకు రక్షణ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్ సంపత్ కుమార్, లియాఫీ 1964 డివిజన్ నాయకులు రాజా శ్రీనివాసరావు, శ్రీనివాసచారి, తిరుపతి, బ్రాంచ్ నాయకులు ఆకుల కుమారస్వామి, తండ అశోక్, మల్లాడి రాజిరెడ్డి, చెల్పూరి శ్రీను, రవీందర్, ఆవునూరి కుమారస్వామి, మన్నెం ఇంద్రారెడ్డి, ఐదులాపురం సురేందర్, యాకయ్య, కోటేశ్వర్, సంపత్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సంతోష్ రమేష్, సోమయ్య మరియు అధిక సంఖ్యలో పాలసీదారులు పాల్గొన్నారు.

# సాధారణ మహిళలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు

**- బొడ్డెమ్మ, బతుకమ్మ పండుగలను బి ఆర్ ఎస్ వాళ్ళు రాజకీయం చేస్తున్నారు..**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు**



**పర్వతగిరి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వారు అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో ప్రశాంతంగా నిర్వహించుకునే బొడ్డెమ్మ , బతుకమ్మ పండుగలను రాజకీయం చేస్తూ సాధారణ మహిళలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. మహిళలు నిర్వహించుకునే ఈ పండుగలను అన్ని కులాలు మతాలవారు సంబురంగా నిర్వహించుకుంటారని, దీనిని బిఆర్ఎస్ పార్టీ వారు వేదికగా చేసుకుని మహిళలతో అధికార పార్టీ పై అసత్య ప్రచారాలు చేస్తూ వాటిని సోషల్ మీడియా లో పోస్ట్ చేసి ఉసిగోలపడం సిగ్గుచేటు అన్నారు. నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని మీ రాజకీయ పార్టీని వేదికగా చేసుకుని విమర్శిస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. కానీ మహిళలు ఆడుకునే సందర్భాన్ని వేదికగా వాడుకోవడం తగదన్నారు. గతంలో కల్వకుంట్ల కవిత బతుకమ్మ అంబాసిడర్ గా సృష్టించుకుని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అబాసుపాలైందని గుర్తు చేశారు. ఇప్పుడు బతుకమ్మ బొడ్డెమ్మ పండుగలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూడడం మీ అవివేకానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న యాదవ్, సీనియర్ నాయకులు దొనికి కొమురయ్య, ఎస్టీ సెల్ మండల నాయకులు లచ్చుమ నాయక్, దౌలత్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సేవా పక్షంలో భాగంగా మొక్కలు నాటిన ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా "అమ్మ పేరుతో ఒక మొక్క" పేరుతో సేవా పక్షం కో కన్వీనర్ కర్నే రవీందర్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్ లోని నాగమయ్య దేవాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతం గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్, బోరిగం నాగరాజు, మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు కర్నే వాసుదేవ్, బక్కీ రంజిత్, మోహనా చారి, జనార్ధన్, అరుణ్, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత, ఉషారాణి, స్వర్ణ, రాజేశ్వరి, స్వరూప మరియు తదితర స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరంతర అధ్యయనంతోనే నైపుణ్యం

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య పిలుపు**

**- జర్నలిస్టులకు అక్రిడేషన్లు, హెల్త్‌కార్డులు వెంటనే ఇవ్వాలి**



**వరంగల్ సిటీ,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):** జర్నలిస్టులు తమ వృత్తి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేస్తూ నైపుణ్యాలను పెంచుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవపున్నయ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వం జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలైన అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు సంఘం జిల్లా అధ్యక్షుడు పాడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి బసవపున్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు యాజమాన్యాలు రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. కొందరు నాయకత్వం మారుతుందనే భయంతో వరంగల్‌లో సమాంతర కమిటీలు వేస్తున్నారని, అవి చెల్లవని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో జరిగిన ఈ మహాసభలో ఎన్నికైన కమిటీయే అధికారికమని తెలిపారు. ప్రభుత్వం త్వరలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వనుందని వెల్లడించారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బొక్క దయాసాగర్, ఈ. చంద్రశేఖర్, జీ. రఘు మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారానికి సంఘం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. **జిల్లా నూతన కమిటీ ఎన్నిక:** టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పాడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారిగా గాయపు రాజు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఆనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జోగుల కుమారస్వామి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కందికట్ల వెంకట్, కొమ్ము రాజు, గుగులోత్ కిషన్, బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గద్దం భాస్కర్, మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్, జిల్లా రమేష్‌తో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల బాధ్యులు సతీష్, టీవీ రాజు, నాయకులు అంతడుపుల శ్రీనివాస్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం

**సిఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల పరిశీలించిన మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ,గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్ లతో కలిసి దర్శించుకున్నారు. నేడు మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ ఆలయం సందర్శించనున్న నేపధ్యంలో చేపడుతున్న పనులను మంత్రి సీతక్క పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు.మంత్రి వెంట ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆర్డీఓ వెంకటేష్,మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గా రావు,ఈఓ వీరస్వామి, ఐటిడిఏ ఏపిఓ వసంత రావు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీ లోకి చేరికలు

**ఆత్మకూరు, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల, పెద్దాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీ లోకి భారీగా చేరికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నుండి కొమ్ముల శరత్, మామిడి అఖిల్, కోడెపాక రాజు గార్లు నరేంద్రమోదీ



పరిపాలన పట్ల, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బిజెపిలోకి చేరడం జరిగింది. వారికి భారతీయ జనతా పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు, నకినబోయిన రమేష్, ముద్దెర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్**

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి) :** ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం రోజు 11 గంటల ప్రాంతంలో వికలాంగులు ,వృద్ధులు ,ఒంటరి ,మహిళలు సమస్త



పెన్షన్ దారులు బీడీ కార్మికులు ,గీత కార్మిక పింఛన్దారులు ,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ గొల్లపల్లి గ్రామపంచాయతీ ముందు ధర్నా చేసి కార్యదర్శి రామకృష్ణకు వినపత్రం వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ, వికలాంగుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ శోభారాణి ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అందే సామెల్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకురాలు అంజలి ,సునంద ,నరసయ్య ,బాలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాజయం తప్పదు

**– బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ,**



**శాయంపేట సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:** రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాజయం తప్పదని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఇద్దరూ ఇసుకభూభకసురులేనాని నియోజకవర్గంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ,పార్టీలు ఒకరిపై ఒకరు భూమి కబ్జా ఆరోపణ చేసుకుంటున్నారని ఈ రెండు పార్టీల చరిత్ర అవినీతి దోపిడేనని ప్రజా సమస్యలు గాలికి వదిలేశారు అన్నారు. అక్రమ దోపిడీ వాళ్ల లక్ష్యమని మండలంలో చాలా ప్రజా సమస్యలు ఉన్నప్పటికీ వాటిని విస్మరించి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మండలంలో ఉన్న యూరియా సమస్య, ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇప్పటివరకు ఇవ్వలేదని, ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వకపోవడం చాలా విడ్డూరం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, జిల్లా నాయకులు ఉప్పురాజు, కొత్తపెల్లి శ్రీకాంత్, మంద సురేష్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి మేకల సుమన్ మండల కోశాధికారి కుక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామ శివారులో జూదగాళ్లు ఏడుగురు అరెస్ట్

**అరెస్టు చేసిన ఎస్సై అక్కెనపల్లి.ప్రవీణ్ కుమార్.**





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామ శివారులో పత్తి ఆట (3 కార్డులు)లో నిమగ్నమైన ఏడుగురిని ఎల్కతుర్తి పోలీసులు పట్టుకున్నారు. నిన్న రాత్రి 7.30 గంటల ప్రాంతంలో విశ్వసనీయ సమాచారం అందిన వెంటనే ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేయగా, ఏ-1 నుంచి ఏ-7 వరకు మొత్తం ఏడుగురు అందులో వేముల రాజు తండ్రి సారయ్య (36), వేముల సురేష్ తండ్రి రవీందర్ (29), ఎలగొండ సతీష్ తండ్రి రాజేందర్(32),చిదురాల ఉపేందర్ తండ్రి మార్కండేయ (35), మట్టపల్లి.మధుకర్ రావు తండ్రి కమలాకర్ రావు (37), వేముల సదాశివ్ తండ్రి రాములు (56), వేముల శివకుమార్ తండ్రి సంపత్ (35),వ్యక్తులు 3 పత్తి కార్డులు ఆడుతూ డబ్బు పందెం కాస్తున్నారని గుర్తించారు.పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని,రూ.4,200 నగదు,మూడు బైకులు, 53 ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై నిందితులపై టీఎస్ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అక్కెనపల్లి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 ( ప్రజాజ్యోతి):** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని, ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకూడదని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డీఎఫ్ఓ బాలామణి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతికి జీఎస్టీ పండుగ

**ఇయాల్టీ నుంచి కొత్త జీఎస్టీ శ్లాబులు అమలవుతయ్**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.**

**పేదలకు ఇది డబల్ బోనంజా**

**విదేశీ వస్తువులు వద్దు స్వదేశీ వస్తువులను కొందాం**



**వరంగల్ తూర్పు సెప్టెంబర్ 22ప్రజాజ్యోతి**
మేక్ ఇన్ ఇండియా తోనే దేశం మరింత శక్తివంతంజీఎస్టీ సంస్కరణలతో దేశాభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ కి వరంగల్ జిల్లా ప్రజల ప్రత్యేక ధన్యవాదాలునరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోంది. -మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోంది.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావుఈరోజు రాష్ట్ర పార్టీ సూచనల మేరకు నెక్ట్స్ జెన్ జీఎస్టి అభియాన్ జిల్లా కన్వీనర్ రత్నం సతీష్ షా ఆధ్వర్యంలో ఎల్.బి నగర్ లోగల రాయన్ ప్యాలెస్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పేదల, రైతుల, విద్యార్థుల, మధ్యతరగతి కుటుంబాల, %మీావీజుం% అందరి జీవితాన్ని సులభతరం చేయడానికి %+ూ%లో 28% నుంచి 18%, 18% నుంచి 5%, 12% నుంచి 5%, 18% నుంచి 0% వరకు భారీ తగ్గింపులు చేసింది. ఇది నిజమైన పండుగ గిఫ్ట్.మహిళలు, గృహిణులు ఆనందంగా చెబుతున్నారు.. "ఇంటి ఖర్చులు తగ్గడం వల్ల పండుగలలో మరింత సంతోషం వచ్చింది. ఇది మాకు మోదీ గిఫ్ట్ అని సంతోషిస్తున్నారు.వ్యవసాయ యంత్రాలపై పన్ను తగ్గడం వల్ల ఖర్చులు తగ్గి, ఆదాయం పెరగనుంది. ఎప్పటిలాగే మోదీ ప్రభుత్వం రైతు స్నేహపూర్వక ప్రభుత్వం అని మరోసారి నిరూపించుకుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుంది. పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి.కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయి. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిది.దసరా %-% బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్. పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా..నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోంది. పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యం.దేశవ్యాప్తంగా ప్రతి వర్గం ప్రజలు ఒకే మాట చెబుతున్నారు పేదల కోసం, అభివృద్ధి కోసం మోది ఈ నిర్ణయం మోదీ ప్రభుత్వ నిజాయితీ, పేదల పట్ల నిబద్ధతకు స్పష్టమైన నిదర్శనం.కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పెట్రోల్, డీజిల్పై భారీ పన్నులు కొనసాగిస్తూ ప్రజల జేబులపై భారాన్ని మోపుతోంది. కాబట్టి రాష్ట్ర సర్కారు వెంటనే పెట్రోల్, డీజిల్ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలి, అప్పుడు రైతులు, మధ్యతరగతి, ట్రాన్స్పోర్ట్ వర్గాలందరికీ నిజమైన ఊరట లభిస్తుంది.గతంలో రాహుల్ గాంధీ జీఎస్టీని "గబ్బర్ సింగ్ ట్యాక్స్" అని విమర్శించారు. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం జీఎస్టీ ద్వారా పన్నులు తగ్గిస్తోంది. నిజంగా ప్రజలపై భారమేస్తోంది ఎవరు? కేంద్రం కాదు.. కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలే. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు %వాూ% తగ్గించకపోవడం వల్లే ఇంధన ధరలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించేలా వెంటనే నిర్ణయం తీసుకోవాలి. ఇంటి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్.. ఇలా అన్నీ 18% నుంచి కేవలం 5%కి తగ్గించింది.రోజువారీ అవసరాలపై భారీ ఉపశమనం లభించనుంది. హెయిర్ ఆయిల్, షాంపూ, పేస్ట్, సబ్బు, షేవింగ్ క్రీమ్ వంటి వాటిపై %+ూ% 18% నుంచి కేవలం 5%కి తగ్గింది.వెన్న, పన్నీర్, రెడీమేడ్ నమ్కీన్స్, బిస్కెట్లు అన్నీ ఇప్పుడు తక్కువ ధరలకు అందుబాటులో. బేబీ ఫీడింగ్ బాటిల్స్, నాప్కిన్స్, డైపర్స్ు ఇవన్నీ 12% నుంచి 5%కి తగ్గించబడింది పండగలో మిఠాయిలు, బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ు ఇవన్నీ ఇక మరింత చౌకగా. ఆరోగ్యరంగానికి భారీ ఊరట..ఆరోగ్య రంగంలో పేదలకు పెద్ద ఊరట %-% థర్మామీటర్, ఆక్సిజన్, టెస్టులు, కళ్లద్దాలుఇలా ఇప్పుడు అన్నీ చాలా చౌక ధరలకే లభించనున్నాయి.ఆరోగ్యం పేదలకు భారంగా కాకుండా ఆశీర్వాదం అవుతుంది.హెల్త్ %ు% లైఫ్ ఇన్స్యూరెన్స్ పై %+ూ% 18% నుంచి 0కి తగ్గింది.థర్మామీటర్, మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, డయాగ్నస్టిక్ కిట్స్ ఇవన్నీ 18% నుంచి 5% తగ్గించారు.గ్లూకోమీటర్లు, టెస్ట్ స్ట్రిప్స్, కళ్ళజోడులుఅన్నీ 12% నుంచి 5%కి.రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది మోదీ ప్రభుత్వమే. రైతు స్నేహి నిర్ణయాలు నిర్ణయం తీసుకోవడం, రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా అనేక సంక్షేమ పథకాలు, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది.ఇప్పుడు వ్యవసాయ యంత్రాలు, కోత, విత్తనాల పరికరాలు ఇవన్నీ 12% నుంచి 5%కి తగించింది.రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ట్రాక్టర్ టైర్లు, బయో-పెస్టిసైడ్స్, డ్రిప్ ఇరిగేషన్ ఇవన్నీ 18% నుంచి 5%కి తగ్గాయి.పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మోదీ ప్రభుత్వ సంకల్పం.విద్యార్థులకు గిఫ్ట్ -మ్యాప్స్, పుస్తకాలు, నోట్బుక్స్, పెన్సిల్స్, ఎరాజర్లు.. ఇటువంటివన్నింటిపై మినహాయింపు.మోదీ ప్రభుత్వ%శీ% విద్య అందరికీ సులభంగా అందేలా అనేక రకాల చర్యలు తీసుకుంటోంది. మ్యాప్స్, చార్ట్స్, గ్లోబ్స్, నోటుబుక్స్, పెన్సిల్స్ు పన్ను పూర్తిగా విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువచేయబడింది.మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా.. సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయి.పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లపై %+ూ% 28% నుంచి 18%కి తగ్గింది.త్రిచక్ర వాహనాలు, బైకులు, సరుకు వాహనాలుఇవన్నీ 28% నుంచి 18%కి తగ్గించింది.ఎలక్ట్రానిక్స్ మరింత చౌకగా లభించనున్నాయి.ఏసీలు, టీవీలు, మానిటర్లు, ప్రొజెక్టర్లు, డిష్ వాషింగ్ మెషిన్లు 28% నుంచి 18%కి తగ్గించబడ్డాయి.ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం మార్పులు చేసింది.ప్రాసెస్ రిఫార్మ్స్ %-మీావీజుం% కి పెద్ద వరం లాంటిది. ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో. సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు. చిన్న వ్యాపారాలు, %మీావీజుం% కి భారీగా ప్రయోజనం జరగనుంది. మోదీ పాలనలో ఉపశమనం %-% అభివృద్ధి. కాంగ్రెస్ పాలనలో పన్నుల భారం %-% వెనుకబడిన తెలంగాణ.నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం తగ్గింది. కేంద్రమంతటా వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, ఎయిర్పోర్టులు, డిజిటల్ సదుపాయాల్లో వేగంగా అభివృద్ధి జరిగింది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. ఈ కార్యక్రమంలో నెక్ట్స్ జెన్ జీఎస్టీ అబియాన్ కో కన్వీనర్లు కూచన క్రాంతి కుమార్, వడ్డేపల్లి నరసింహులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, పట్టాపురం ఏకాంతం గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, మండల అధ్యక్షులు అపురూప రజనీష్ బిజెపి నాయకులు, వనం రెడ్డి, పెద్ది నవీన్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిగా ఎర్రబెల్లి ఎన్నిక

**సాన్మానించిన యూత్ సభ్యులు**



**జమ్మికుంట, సెప్టెంబర్22 ( ప్రజాజ్యోతి ):**
మాడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రబెల్లి సంపత్ రావు ని సోమవారం జమ్మికుంట పట్టణంలో ని యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ నాయకుడు లకిడే రాజు మాట్లాడుతూ జమ్మికుంట ప్రాంతానికి చెందిన సంపత్ రావు ని మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల కోసం ముఖ్యంగా యువతకు అన్ని విధాలుగా అండగా ఉండే సంపత్ రావు జిల్లా అధ్యక్షుడిగా నియమించడం వలన జిల్లాలో కబడ్డీకి పూర్వ వైభవం తీసుకువస్తాడని తెలిపారు. అతని నాయకత్వంలో యువకులు ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారవుతారని రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు గడ్డం శ్రీవర్ష,రేవెల్లిబాలు,హరికృష్ణ,విష్ణు,శ్రీనివాస్,గణేష్, బిజెపి నాయకులు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి, మోడెమ్ రాజు, గర్రెపెల్లి నిరుపమ, బుర్గుపల్లి రాము, రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే తెలంగాణ బతుకమ్మకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు దసరా బతుకమ్మ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు .ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదని ఇరుగుపొరుగు వారితో కలిసి నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఎంతో ఆనందంగా గడుపుతారని అన్నారు దీంతో వారి మధ్య స్నేహ సంబంధాలు బలపడతాయన్నారు. అలాగే ముందస్తు దర్శనం వేడుకలను జమ్మి పూజతో పాటు రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు . పండుగ ఏదైనా పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపేందుకు ఆల్ఫోర్స్ లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం పేర్చిన బతుకమ్మలను మధ్యలో పెట్టి బతుకమ్మ ఆటను మహిళలు, పిల్లలు పాల్గొని సంతోషంగా గడిపారు వారితోపాటు అధినేత నరేందర్ రెడ్డి బతుకమ్మ వేడుకలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు . తీరొక్క పూల తో తయారు చేసిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

